క్లుప్తంగా

'వైఎస్సార్‌సీపీకే తమ మద్దతు'



మాట్లాడుతున్న షేక్‌బాబ్జీ తదితరులు

నరసన్నపేట: మైనార్టీలకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని నరసన్నపేటకు చెందిన ముస్లింలు అన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకే తమ మద్దతు ఉంటుందని ఆదివారం ప్రకటించారు. జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ బాబ్జీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు షేక్ షర్మి, కె.అన్వర్ బాషా, కుత్‌బుద్దీన్ తదితరులు తమ మద్దతను వెల్లడించారు. నరసన్నపేటలో ధర్మాన కృష్ణదాస్ విజయానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఆదివారం గాంధీనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వీరంతా పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి



సత్సంగంలో మాట్లాడుతున్న వక్తలు

సారవకోట: భారతీయ దేశ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని సిరిపురం గ్రామానికి చెందిన ప్రకాశనంద స్వామి అన్నారు. మండలంలోని బుడితి గ్రామంలో ఆధ్యాత్మిక విజ్ఞాన పీఠం, దివ్యజీవన సమాజం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సత్సంగ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ఇతర దేశస్తులు గుర్తించి వాటిని అనుసరిస్తున్నారన్నారు. అటువంటి మన సంస్కృతిని కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లైదాంకు చెందిన విష్ణుదేవానందస్వామి, అల్లు రామయ్య తదితరులు పలు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. జాడ మోహనరావు, సిద్ధయ్య స్వామి, నిర్వాహకులు పాల్గొన్నారు.

బాలిక వివాహానికి ఆర్థిక సాయం

సంతబొమ్మాళి: ఆకాశలక్కవరం గ్రామానికి చెందిన నిరుపేద బాలిక తుంగాన తులసి వివాహానికి కేపీ స్పందన ఫౌండేషన్ తమవంతు సాయంగా రూ. 12 వేలు ఆర్థిక సాయం చేసింది. తులసి తండ్రి చిన్నప్పుడే చనిపోగా తల్లి పెంచి పెద్దచేసింది. అయితే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్టు తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు 12 వేల రూపాలను సేకరించి ఆదివారం తులసికి ఆదివారం అందజేశారు. సంస్థ ప్రతినిధులు షణ్ముఖరావు, శివారెడ్డి, సిమ్మన్న, ప్రసాద్‌రెడ్డి, వెంకటరమణ ఉన్నారు.

పక్కాగా.. పౌష్టికాహారం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో విజయవంతంగా టేక్ హోం రేషన్ అమలు
- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా రేషన్ సరుకులు
- రక్తహీనత నివారణకు దోహదం



లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ కిట్లు పంపిణీ



అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం తీసుకుంటున్న చిన్నారులు

అభివృద్ధి పథం సంక్షేమ రథం

ఇచ్ఛాపురం రూరల్:

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలు ఇస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో టేక్ హోం రేషన్ పేరిట పకడ్బందీగా లబ్ధిదారులకు సరుకుల పంపిణీ జరుగుతోంది. గర్భిణులకు గతంలో ఇచ్చే పప్పు, పాలు, గుడ్లకు అదనంగా మరో ఆరు రకాల పోషకాహార సరుకులను అందించడంతో వారిలో రక్తహీనత తగ్గి ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిస్తున్నారు.

పోషణ, పోషణ ప్లస్ కిట్లు..

మైదాన ప్రాంత గర్భిణులకు రెండు కేజీలు రాగి పిండి, 250 గ్రాముల వేరుశనగ చిక్కీ, 250 గ్రాముల ఎండు కర్జూరం, కేజీ అటుకుల్లు వీటన్నింటిని డ్రై రేషన్‌గా లబ్ధిదారులకు 'టేక్ హోం రేషన్' విధానంలో అందజేస్తున్నారు. గిరిజన ప్రాంత లబ్ధిదారులకు అదనపు పోషణ నిమిత్తం వైఎస్సార్ సంపూర్ణ ప్లస్ కిట్లు అందజేస్తున్నారు. చిరుధాన్యాల మిశ్రమ గోధుమపిండి 2 కేజీలు, వేరుశెనగ పలుకుల చిక్కీ 500 గ్రాములు, రాగి పిండి కేజీ, బెల్లం 500 గ్రాములు, 500 గ్రాములు ఎండు ఖర్జూరం వంటి పోషకాహారం సరుకులను ప్లస్ కిట్ రూపంలో అందిస్తున్నారు. వీటితో పాటు పాలు(5లీటర్లు), 25 కోడిగుడ్లు అందిస్తున్నారు.



లబ్ధిదారులకు బాలామృతం పంపిణీ

ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలకు పోషణ, పోషణ ప్లస్‌లకు అదనపు పోషకాహారంగా టీహెచ్ ఆర్ రూపంలో నెలకోసారి బాలామృతం ప్యాకెట్(2.5 కేజీలు), 2.5 లీటర్ల పాలు, 25 కోడి గుడ్లు అందిస్తున్నారు. ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియా పిల్లలకు పోషణ ప్లస్ కింద టీహెచ్‌ఆర్ రూపంలో నెలకోసారి బాలామృతం ప్యాకెట్ (2.5 కేజీలు), 6 లీటర్ల పాలు, నెలకు 30 గుడ్లు అందిస్తున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం సంపూర్ణ భోజనం, 100 మిల్లీ లీటర్ల పాలు, రోజూ కోడిగుడ్డు అందజేస్తున్నారు.

నాణ్యమైన సరుకులు..



అంగన్‌వాడీ కేంద్రం ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా ఎండు ఖర్జూరం, రాగి పిండి, అటుకుల్లు, పాలు, పప్పు, గుడ్లు అందజేస్తున్నారు. సకాలంలో వైద్య సలహాలు ఇస్తున్నారు.

– బొనికల శ్రావణి, గర్భిణి, టి.బరంపురం, ఇచ్ఛాపురం మండలం

సక్రమంగా సరఫరా..



గర్భిణిగా ఉన్నప్పటి నుంచి బాలింత అయిన వరకు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను సక్రమంగా అందజేస్తున్నారు. ప్రతి నెలా అంగన్‌వాడీ కార్యకర్త మా ఇంటికి వచ్చి ఆరోగ్యం గురించి వాకబు చేస్తుంటారు.

– నిమ్మాని రోజ, బాలింత, భవానీపురం, ఇచ్ఛాపురం మండలం

జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులు	అంగన్‌వాడీ కేంద్రాలు	మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు	మినీ అంగన్‌వాడీ కేంద్రాలు	గర్భిణులు	బాలింతలు	6 నుంచి 3 ఏళ్ల చిన్నారులు	ప్రీ స్కూల్ చిన్నారులు
16	3358	2759	599	12771	12732	60,000	34,000

చెప్పారంటే... చేస్తారంతే

డ్రైవర్లకు కొండంత అండ



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో డ్రైవర్లకు కొండంత అండగా నిలిచింది. వైఎస్సార్ వాహన మిత్ర కొనసాగింపు సంతోషంగా ఉంది. వాహనాల కొనుగోలుపై రూ. 3 లక్షల వరకు వడ్డీ రాయితీ, రూ.పది లక్షల ప్రమాద బీమా, టిప్పర్, లారీ డ్రైవర్లకూ వాహన మిత్ర పథకాన్ని వర్తింపచేయడం ఆనందదాయకం.

– నీలాపు అప్పన్న, ఆటోడ్రైవర నౌపడ, సంతబొమ్మాళి మండలం

జగన్ చెబితే చేస్తారు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి ఉంటారు. గత ఎన్నికల్లో ప్రకటించిన అన్ని పథకాలను ప్రజలకు అందించారు. టీడీపీ నాయకులు ఎన్నికల సమయంలో ఎన్నో చెబుతారు.. కానీ అమలు చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీలను జగన్ ఇవ్వరు.

–నార్ల సీతమ్మ రావివలస గ్రామం, టెక్కలి మండలం

రైతులను ఆదుకున్నది సీఎం జగనే



రైతులు, పేద కుటుంబాలను ఆదుకున్నది సీఎం జగనే. తాజా మేనిఫెస్టోలో కూడా వారి కోసం ఆలోచన చేశారు. గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు. చంద్రబాబు హామీలను ఎవరూ నమ్మరు.

–పూజారి సత్యం, రైతు, చిన్నహరిశ్చంద్రపురం, కోటబొమ్మాళి మండలం

మేనిఫెస్టోతో ప్రజలందరికీ మేలు

● వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్

నరసన్నపేట: రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో మేలు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరని పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం విలేకర్లతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ తీర్చిదిద్దిన ఎన్నికల మేనిఫెస్టో జనరంజకంగా ఉందన్నారు. నవరత్నాలు పేరిట గడిచిన 58 నెలల్లో అమలు చేస్తున్న పథకాలను కొనసాగించడంతోపాటు విద్య, వైద్యం, వ్యవసాయాన్ని మరింత ప్రోత్సాహం అందించేందుకు రానున్న ఐదేళ్లలో కట్టుబడి ఉన్నామని మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని.. తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూడా నూరు శాతం అమలు చేస్తామన్నారు. ప్రజలందరూ మేనిఫెస్టోపై సంతోషంగా ఉన్నారన్నారు. అధికారం కోసం చంద్రబాబు ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇస్తున్నారన్నారు. టీడీపీ హామీలపై ప్రజలకు విశ్వాసం లేదని అన్నారు. శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ 58 నెలల కాలంలో ఎంతో అభివృద్ధి చెందిందని.. రానున్న ఐదేళ్లలో మరెంతో అభివృద్ధి చెందుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.



మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్

మేనిఫెస్టో అంటే సీఎం జగన్‌కు గౌరవం

కోటబొమ్మాళి: ఎన్నికల మేనిఫెస్టో అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతో గౌరవమని మండల వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమ సుందరరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య అన్నారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా సీఎం భావిస్తారని చెప్పారు. కోటబొమ్మాళిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. 2019 ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలను సీఎం జగన్ అమలు చేయడంతో ప్రజల్లో అతనిపై నమ్మకం ఏర్పడిందన్నారు. శనివారం విడుదల చేసిన మేనిఫెస్టోతో మరింత నమ్మకం కలిగిందని చెప్పారు. టీడీపీ నాయకులు ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. మండల విప్ బొడ్డు అప్పన్న, సర్పంచ్ ఎస్.వి.రమణ ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా



టెక్కలి: ఆకాశలక్కవరంలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

– ఎన్నికల ప్రచారంలో టెక్కలి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని టెక్కలి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఆకాశలక్కవరం, హెచ్‌ఎన్‌పేట, మూలపేట, కె.లింగూడు పంచాయతీలో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెళ్లి జగన్నాయకులు, ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యవతి, వైస్ ఎంపీపీ నక్క చింతామణి, సర్పంచ్‌లు ఎండయ్యారెడ్డి, పాల మహాలక్ష్మి, జె.బాబూరావు, టి.నారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు సుగ్గు నిర్మల, పార్టీ నాయకులు ఎస్.రామిరెడ్డి, పాల మహేష్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, గొలుసు సవరయ్య, ఎస్.వెంకటేష్, ఎన్ని మన్మథరావు, జె.దశరథరెడ్డి, అంగ అప్పారావు, శ్రీరంగం వీరాస్వామి పాల్గొన్నారు.

ప్రచార పర్వం

సంక్షేమాని చేయూత ఇవ్వండి

నందిగాం: సంక్షేమ ప్రభుత్వానికి చేయూత ఇవ్వాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. శివరాంపురంలో పలువురు నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, కురమాన బాలక్రిష్ణారావు, కింతల. ధర్మారావు, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, తమిరే బాలరాం, పిన్నింటి జయరాం, సైలాడ లావన్న, తమిరె షణ్ముఖరావు, ఇప్పిలి ప్రసాదరావు, కూర కృష్ణ పాల్గొన్నారు.



నందిగాం: శివరాంపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

భర్త తరఫున భార్య ప్రచారం



నందిగాం: హరిదాసుపురంలో ప్రచారం చేస్తున్న పేరాడ భార్గవి

నందిగాం: శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ తరఫున అతని భార్య, నందిగాం జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మండలంలోని హరిదాసుపురంలో పలువురు నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేసి ఎంపీగా తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తి, స్థానిక సర్పంచ్ కణితి ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు తరిణమ్మ, నాయకులు నారాయణ మూర్తి, రామచంద్రుడు, పోలాకి మోహనరావు, రోణంకి బాబూరావు, రేగల కూర్మారావు, కృష్ణారావు, కూర్మనాయకులు తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీదే విజయం



పోలాకి: సత్రవుపేటలో కృష్ణచైతన్యకు తిలకం పెడుతున్న చిన్నారి

పోలాకి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయమని పార్టీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని డీఎల్‌పురం పంచాయతీ పరిధి డీఎల్‌పురం, సత్రవుపేట, చింతాడపేట, తోనంగిపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి క్రిష్ణారావు, స్థానిక సర్పంచ్ తమ్మినేని వెంకటరత్నం ఉన్నారు.

కృష్ణదాస్ కోడళ్లు ముమ్మర ప్రచారం



గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న శ్రావణి, గ్రీష్మలు

నరసన్నపేట: నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌కు మద్దతుగా కోడళ్లు శ్రావణి, గ్రీష్మలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం గాంధీనగర్, ప్రశాంతినగర్ ప్రాంతాలో చేసిన ప్రచారానికి స్థానికుల నుంచి మంచి స్పందన వచ్చింది. పొందర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రాజాపు హైమావతి, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్ ఉన్నారు.



నరసన్నపేట: గోపాలపెంటలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

వైఎస్సార్‌సీపీతోనే ప్రజలకు మేలు

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీతోనే ప్రజలకు మేలు జరుగుతోందని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. గోపాలపెంట, పోతయ్యవలసల్లో ఆదివారం సాయంత్రం తండ్రి ధర్మాన కృష్ణదాస్‌కు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కృష్ణదాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీటీసీ సభ్యుడు గదిల్లి మల్లేశ్వరరావు, సర్పంచ్‌లు యండ కృష్ణవేణి, కనపల సత్యప్రియ, నాయకులు బొబ్బాది ఈశ్వరరావు, తోట అప్పారావు, తోట భార్గవ్, రమేష్, కనపల అరవింద్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముమ్మరంగా తనిఖీలు



కంచిలిలో వాహన తనిఖీలు చేపడుతున్న అధికారులు

కంచిలి: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాహనాల తనిఖీలను సంబంధిత అధికారులు ముమ్మరంగా చేపడుతున్నారు. 24 గంటల పాటు వాహనాల రాకపోకలు మీద నిఘాపెట్టి ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మండల కేంద్రం కంచిలితో పాటు మిగతా గ్రామాల్లో సైతం ప్రత్యేక అధికారులు బృందం తనిఖీలను చేపడుతోంది.

కారు ఢీకొని రెండు ఆవులకు తీవ్రగాయాలు

కాశీబుగ్గ: పలాస మండలం కంబ్రిగాం గ్రామ జాతీయ రహదారి కూడలి సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రెండు ఆవులు జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న సమయంలో ఓ కారు అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు ఆవులకు తీవ్రగాయాలు కాగా, కారు ముందరి భాగం ధ్వంసమైంది. ప్రమాదంలో కారులో ఉన్న ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న లక్ష్మీపురం టోల్‌గేటు నేషనల్ హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వాహనాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం



గొండ్యాలపుట్టుగలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, మరోమారు ఆయనను సీఎంగా చేసేందుకు ప్రజలంతా సమాయత్తం కావాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం మండలంలోని గొండ్యాలపుట్టుగలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ వై.నీలయ్య, పూడి లక్ష్మణరావు, అలిగి హేమలత, పి.నీలాచలం, పి.శేఖర్, బెందాళం రమణమూర్తి, జన్ని లోకనాథం, ఎం.సీతారం తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలి'



జింకిభద్రలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ పద్మావతి



బెంకిలిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సోంపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించాలని మండలంలోని బెంకిలి, జింకిభద్ర పంచాయతీ నాయకు లు కోరారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ మ్యానిఫెస్టో వివరించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జింకిభద్ర సర్పంచ్ తామాడ పద్మావతి, బెంకిలి నాయకులు చింత ప్రకాష్, మద్దు లోకనాథం, కోటరాజు, తట్ట షన్ముఖరావు, కోట నేతాజీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

కవిటి: మండలంలోని జగతిలో స్థానిక కంచి కామాక్షి అగ్నికుల క్షత్రియ సేవాసంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది పదో తరగతిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను ఆదివారం ఘనంగా సన్మానించారు. తమ సామాజికవర్గానికి పులకల జాహ్నవి, పులకల చరిష్మా, పొల్లాయి అనిల్, దున్న గురుప్రసాద్‌లను సత్కరించారు.

లోక్ అదాలత్ వాయిదా

కాశీబుగ్గ: పలాస జూనియర్ సివిల్ కోర్టులో మే 11వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ లోక్ అదాలత్ జనరల్ ఎలక్షన్స్, ఎండలు దృష్టిలో పెట్టుకొని జూన్ 29కి వాయిదా వేసినట్లు పలాస జూనియర్ సివిల్ కోర్టు ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంఘం అధ్యక్షుడు చక్రవర్తి మల్లా ఆదివారం ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరుపార్టీల అంగీకారంతో పరిష్కరిస్తామన్నారు.

పక్కాగా.. పౌష్టికాహారం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో విజయవంతంగా టేక్ హోం రేషన్ అమలు
- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా రేషన్ సరుకులు
- రక్తహీనత నివారణకు దోహదం



లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ కిట్లు పంపిణీ



అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం తీసుకుంటున్న చిన్నారులు

అభివృద్ధి పథం సంక్షేమ రథం

ఇచ్ఛాపురం రూరల్:

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలు ఇస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో టేక్ హోం రేషన్ పేరిట పకడ్బందీగా లబ్ధిదారులకు సరుకుల పంపిణీ జరుగుతోంది. గర్భిణులకు గతంలో ఇచ్చే పప్పు, పాలు, గుడ్లకు అదనంగా మరో ఆరు రకాల పోషకాహార సరుకులను అందించడంతో వారిలో రక్తహీనత తగ్గి ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిస్తున్నారు.

పోషణ, పోషణ ప్లస్ కిట్లు..

మైదాన ప్రాంత గర్భిణులకు రెండు కేజీలు రాగి పిండి, 250 గ్రాముల వేరుశనగ చిక్కీ, 250 గ్రాముల ఎండు కర్జూరం, కేజీ అటుకుల్లు వీటన్నింటిని డ్రై రేషన్‌గా లబ్ధిదారులకు 'టేక్ హోం రేషన్' విధానంలో అందజేస్తున్నారు. గిరిజన ప్రాంత లబ్ధిదారులకు అదనపు పోషణ నిమిత్తం వైఎస్సార్ సంపూర్ణ ప్లస్ కిట్లు అందజేస్తున్నారు. చిరుధాన్యాల మిశ్రమ గోధుమపిండి 2 కేజీలు, వేరుశెనగ పలుకుల చిక్కీ 500 గ్రాములు, రాగి పిండి కేజీ, బెల్లం 500 గ్రాములు, 500 గ్రాములు ఎండు ఖర్జూరం వంటి పోషకాహారం సరుకులను ప్లస్ కిట్ రూపంలో అందిస్తున్నారు. వీటితో పాటు పాలు(5లీటర్లు), 25 కోడిగుడ్లు అందిస్తున్నారు. ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలకు పోషణ, పోషణ ప్లస్‌లకు అదనపు పోషకాహారంగా టీహెచ్‌ఆర్ రూపంలో నెలకోసారి బాలామృతం ప్యాకెట్(2.5 కేజీలు), 2.5 లీటర్ల పాలు, 25 కోడి గుడ్లు అందిస్తున్నారు. ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియా పిల్లలకు పోషణ ప్లస్ కింద టీహెచ్‌ఆర్ రూపంలో నెలకోసారి బాలామృతం ప్యాకెట్ (2.5 కేజీలు), 6 లీటర్ల పాలు, నెలకు 30 గుడ్లు అందిస్తున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం సంపూర్ణ భోజనం, 100 మిల్లీ లీటర్ల పాలు, రోజూ కోడిగుడ్డు అందజేస్తున్నారు.



లబ్ధిదారులకు బాలామృతం పంపిణీ

నాణ్యమైన సరుకులు..



అంగన్‌వాడీ కేంద్రం ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా ఎండు ఖర్జూరం, రాగి పిండి, అటుకుల్లు, పాలు, పప్పు, గుడ్లు అందజేస్తున్నారు. సకాలంలో వైద్య సలహాలు ఇస్తున్నారు.

– బొనికల శ్రావణి, గర్భిణి, టి.బరంపురం, ఇచ్ఛాపురం మండలం

సక్రమంగా సరఫరా..



గర్భిణిగా ఉన్నప్పటి నుంచి బాలింత అయిన వరకు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను సక్రమంగా అందజేస్తున్నారు. ప్రతి నెలా అంగన్‌వాడీ కార్యకర్త మా ఇంటికి వచ్చి ఆరోగ్యం గురించి వాకబు చేస్తుంటారు.

– నిమ్మాని రోజ, బాలింత, భవానీపురం, ఇచ్ఛాపురం మండలం

జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులు	అంగన్‌వాడీ కేంద్రాలు	మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు	మినీ అంగన్‌వాడీ కేంద్రాలు	గర్భిణులు	బాలింతలు	6 నుంచి 3 ఏళ్ల చిన్నారులు	ప్రీ స్కూల్ చిన్నారులు
	3358	2759	599	12771	12732	60,000	34,000

అభివృద్ధికి చిరునామా జగనన్న పాలన

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ



ఎన్నికల ప్రచారం చేపడుతున్న పిరియా విజయ

కంచిలి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మండలంలోని బూరగాం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును, రాబోయే ఐదేళ్లలో మరింత మంచి చేసేందుకు ప్రకటించిన కొత్త మ్యానిఫెస్టోలో పథకాల వివరాలను వివరించారు. అదేవిధంగా సంబంధిత కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మద్దు ఢిల్లెమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, లడ్డుకేశవపాత్రో, కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు, ఇప్పిలి కృష్ణారావు, మాస్టీల మంజు, పొందూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లు వంటివని పిరియా విజయ అన్నారు. మండలంలోని ధర్మపురం, కొఠారీ పంచాయతీల్లో ఇంటింటా ప్రచారం చేశారు. బూటకపు హామీలతో వస్తున్న కూటమిని నమ్మవద్దని సూచించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన జగనన్న ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, సర్పంచ్‌లు దుక్క ధనలక్ష్మీ, పిట్ట రుక్మిణీ, పిట్ట విశ్వనాథం, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, పిట్ట బాలయ్య, దుక్క ఆనంద్, మద్ది హిమశైలజ, నీలాపు చంద్రయ్య, ఇసురు యాదవరెడ్డి, మరడ వలసయ్య, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, కొంతాల కనకయ్య, గుజ్జు ఢిల్లీరావు, బతకల మోహన్‌దాస్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోలో సంక్షేమానికి పెద్దపీట



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిరియా సాయిరాజ్‌లు

కవిటి: రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు.

మండలంలోని గొండ్యాలపుట్టుగలో నవరత్నాలు ప్లస్ మ్యానిఫెస్టోపై విలేకరుల సమావేశంలో ఆదివారం మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పని వ్యక్తి అన్నారు. అందుకే చేయగలిగే వాటికే మ్యానిఫెస్టోలో చోటు కల్పించారని వెల్లడించారు. నవరత్నాలు ప్లస్‌తో రానున్న ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలియజేశారు. మహిళలు, రైతులు, మత్స్యకారులు, వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇలా అన్ని వర్గాలకు ప్రాధాన్యమిచ్చారని వెల్లడించారు. విద్య, వైద్యం, వ్యవసాయం ప్రథమ లక్ష్యాలుగా పేర్కొన్నారు. ఆదాయం, వ్యయాలు బేరీజు వేసుకుని తొలి విడత చేపట్టిన ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేయడం, ఉన్న వాటిని మరింత సమర్ధంగా అమలు చేయడమే ఈ మ్యానిఫెస్టో ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ప్రధానంగా గతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కొనసాగింపు, వాటిలో ఆర్థిక ప్రయోజనం మరింతగా పెంపుదల కీలకంగా చేపట్టారని అన్నారు. సమావేశంలో పార్టీ నేతలు కడియాల ప్రకాష్, పి.లక్ష్మణరావు, పి.నీలాచలం, బి.రమణమూర్తి తదితరులు ఉన్నారు.

గుడ్ మార్నింగ్ లొద్దపుట్టి



ఉదయం నిద్రలేచి స్థానిక మహిళలతో మాట్లాడుతున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా లొద్దపుట్టి గ్రామంలో పర్యటించిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ శనివారం రాత్రి అక్కడే స్థానికులతో భోజనం చేసి పల్లె నిద్ర చేశారు.

ఆదివారం ఉదయం నిద్రలేచిన ఆమె స్థానిక మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కాఫీ తాగారు. అనంతరం వారి సమస్యలు తెలుసుకుంటూ సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని కోరుతూ గ్రామంలో పర్యటించారు. ఆమెతో పాటు ఎంపీపీ బోర పుష్ప, ఎంపీటీసీ సభ్యురాలు పిట్ట హైమావతి, ఆశి మంధాకిని, పిట్ట ఆనంద్, ఆశి దాలయ్యరెడ్డి, తిప్పన నాగరాజురెడ్డి, చాట్ల లోహిదాసురెడ్డి, నైనా తేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తాం



సూదికొండలో ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ సీదిరి అప్పలరాజు

- రూ.100 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం
- మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: ఎన్నికల అనంతరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 31 వార్డుల్లో ప్రతి ఇంటింటికీ తాగునీరు అందిస్తామని వైఎస్సార్‌సీపీ పలాస నియోజకవర్గం అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 19వ వార్డు, 18వ వార్డు, 17వ వార్డు, 20వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రెండు నియోజకవర్గాలకు రూ.700 కోట్లతో మంచినీటి కుళాయిలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జంట పట్టణాల్లో ఉన్నటువంటి 31 వార్డులకు సైతం మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఇప్పటికే పైపులైన్ వేసే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాగా అంతకుముందు సూదికొండలో స్థానిక ప్రజలు మంత్రి సీదిరికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శిష్టు బృందావతి, అంబటి మాధురి, సనపల సింహాచలం, కో-ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్, ఆ పార్టీ ఇన్‌చార్జిలు శిష్టు గోపి, అంబటి ఆనందరావు, వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, కౌన్సిలర్ గుజ్జు జోగారావు, నాయకులు దున్న సత్యం, బిరాటి వల్లభ, కొర్ల మురళీకృష్ణ, రోణంకి శాంతికుమారి, గౌరి త్యాడి, బల్ల శ్రీనివాసరావు, కోదండ రామయ్య, మల్లేశ్వరరావు, కిక్కర ఆదినారాయణ పాల్గొన్నారు.


అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమావేశం




దివంగత జుత్తు జగన్నాయకులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అగ్నికుల క్షత్రియ నాయకులు

కాశీబుగ్గ: మందస మండలంలోని నారాయణపురం పంచాయతీలో శ్రీకాకుళం జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు మడియా రామకృష్ణ ఆధ్వర్యంలో అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మందస మండలంలోని అగ్నికుల క్షత్రియులు వైఎస్సార్‌సీపీకి ఓట్లువేసి గెలిపిస్తామని సంపూర్ణ మద్దతు తెలపడం జరిగిందన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో మన సోదర కులానికి చెందిన డాక్టర్ సీదిరి అప్పలరాజుకు మరోసారి టిక్కెట్టు ఇచ్చినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గ నాయకులకు అనేక రాజ్యాధికారమైన పదవులు అందించారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించుకొని ఉన్నతమైన రాజ్యాధికార పదవులు దక్కించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం గౌతు హఠావో అగ్నికుల క్షత్రియ బచావో అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు దివంగత మాజీ ఎమ్మెల్యే జుత్తు జగన్నాయకులు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అగ్నికుల క్షత్రియ యూత్ ఫోర్స్ గౌరవ అధ్యక్షుడు దున్న కృష్ణారావు, కరటం శ్యామ్, యూడీఎఫ్ అధ్యక్షుడు సోర్ర రామారావు, సర్పంచ్ బత్తిని తేజేశ్వర్‌రావు, ఎంపీటీసీ గొరకల కేశవరావు, ఏఎంసీ చైర్మన్ బొడ్డు చిన్నారావు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న హరికృష్ణ, దున్నూరు సర్పంచ్ తిమ్మల కృష్ణారావు, ఎంపీటీసీ తెప్పల ఉమాపతి, సరియపల్లి సర్పంచ్ బత్తిని వెంకట్, బహడపల్లి సర్పంచ్ బొడ్డు ఉమాపతి, జిల్లా అగ్నికుల క్షత్రియ ప్రధాన కార్యదర్శి గొరకల విశ్వనాథం, మర్రి శ్రీను, సాన కృష్ణ, తిమ్మల లోకనాథం, దున్న బుజ్జి, దున్న గణపతి, జుత్తు పాపారావు, దున్న గణపతి, పందిరి భైరాగి, దున్న గాంధీ తదితరులు పాల్గొన్నారు.

• రాజపురంలో పల్లెనిద్ర



రాజపురం ప్రజలతో మమేకమైన పిరియా విజయ



అల్పాహారం తింటూ స్థానికులతో మాట్లాడుతున్న విజయ



రాజపురం విశ్రాంతి భవనంలో నిద్రిస్తున్న దృశ్యం

కవిటి: రోజంతా మండుటెండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ రాత్రి ఏదో ఒక పంచాయతీలో పల్లెనిద్ర చేస్తూ మహిళలతో మమేకమవుతున్నారు ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ. మండలంలోని రాజపురం గ్రామానికి ఆదివారం రాత్రి వెళ్లి గ్రామంలో కలియతిరిగారు. గత ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం ద్వారా వచ్చిన సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా కార్యకర్తల ఇంట్లో వారితో సహపంక్తి భోజనం చేసి రచ్చబండ సమావేశంలో పాల్గొన్నారు. తాజాగా సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్లస్ మ్యానిఫెస్టోలోని అంశాలను అక్కడి ప్రజలకు వివరించారు. అనంతరం అక్కడే మండపంపై ఆమె రాత్రి నిద్రించారు. ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, నేతలు కడియాల ప్రకాష్, బెందాళం జయప్రకాష్, జల్లు యుగంధర్, పూడి నేతాజీ, వై.అశోక్, వై.నీలయ్య తదితరులు ఉన్నారు.

చెప్పారంటే... చేస్తారంతే

మహిళా సంక్షేమానికి పెద్దపీట



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. మహిళల కోసం ప్రకటించిన ప్రతీ సంక్షేమ పథకం చాలా బాగుంది. మహిళలకు మేలు జరిగే విధంగా ఉన్నాయి. జగన్ మాట ఇస్తే తప్పకుండా అమలు చేసి తీరుతారు. చంద్రబాబు మాదిరి మరిచిపోయే వ్యక్తి కాదు.

– పల్లేటి వెంకటరత్నం, అక్కుపల్లి, వజ్రపుకొత్తూరు మండలం

నా మనుమడు చెప్తాడంటే చేస్తాడు



నా వయస్సు ఇప్పుడు సుమారు 70 ఏళ్లు దాటుతున్నాయి. ఇప్పటివరకు ఎన్నో ఎలక్షన్లు, ఎంతోమంది రాజకీయ నాయకులను చూశాను. కానీ నా మనుమడు వైఎస్ జగన్ లాంటి మనిషిని ఇప్పటివరకు చూడలేదు. ఇప్పుడు ఇంటి వద్దకే పింఛన్ అందుతోంది. ఎన్నికల్లో గెలిస్తే అదనంగా మరో ఐదు వందల పెంచుతాడని తెలిసింది. నా మనుమడిపై నాకు నమ్మకం ఉంది. మళ్లీ జగనే రావాలి.

– బూర్లె యర్రమ్మ, ఈదుపురం, ఇచ్ఛాపురం మండలం

మ్యానిఫెస్టోలో చెప్పనవీ చేశారు



గత ఎన్నికల్లో చెప్పని ఎన్నో పథకాలను సైతం అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేశారు. సుమారు రూ.20,000 కోట్లతో 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, రూ.4,592 కోట్లతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో వీటిని పూర్తి చేస్తారు. అలాగే వచ్చే ఐదేళ్లలో ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ, రోడ్ల మరమ్మతులు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని కొత్త మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. జగనన్న చెప్పాడంటే చేస్తాడు అనే నమ్మకం రాష్ట్ర ప్రజలకు ఉంది.

– రంగాల శ్రీనివాసరావు, సిర్తలి, కంచిలి మండలం

అందరి మంచి కోరే వ్యక్తి జగన్



గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ అమలు చేశారు. ఈసారి కూడా నవరత్నాల వంటి తొమ్మిది ప్రధాన హామీలతో సంక్షేమ పథకాలను కొనసాగించడం ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరేలా మ్యానిఫెస్టో విడుదల చేయడం హర్షించదగ్గ విషయం. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ అంశాన్ని ఎటువంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు చేరుతుందని నమ్మకం మాకు ఉంది.

నందిక మధన్‌కుమార్, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ

జగన్ అంటే ఓ నమ్మకం



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తారన్న నమ్మకం మాకు ఉంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి చూపించారు. కొత్తగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలో పాత పథకాలను కొనసాగించడమనేది మంచి నిర్ణయం. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుంది.

ఎస్.ప్రమీలాసాహు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: ప్రశాంతమైన వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేస్తామని రూరల్ ఎస్‌ఐ ఎన్.లక్ష్మణరావు అన్నారు. ఆదివారం ఆయన ఈదుపురం, లొద్దపుట్టి గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడటమే తమ ధ్యేయమన్నారు. ఓటరు నిర్భయంగా ఓటు వేయాలని కోరారు.